Regd No. N. 45 M. 3813

గోలకొండపత్రిక

మా గ్రంథాలు
[illegible]
పుస్తకాలయం నవి
[illegible]
గోలకొండ పత్రికాలయం.

హిందువుల పండుగలు
[illegible]
గోలకొండ పత్రికాలయం

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైద్రాబాదు దక్కన్ [illegible] స్వభాను చైత్ర బ॥ ౨ (౧౬-౪-౧౯౪౩) గురువారము ● సంచిక ౯౫

టూనిసియా యుద్ధంలో భారతీయుల సాహసము

బ్రిటిషుప్రధాని చర్చిల్‌గారి ప్రశంస

ఈ ఏప్రిలు [illegible] తేదులలో నానా కేంద్రస్థానములనుండి ప్రకటితములైన యుద్ధ సమాచారముల వివరణ [illegible] చేసినాము.

టూనిసియా

టూనిసియా రంగమందు బ్రిటిషువారి యొక్కయు, అమెరికా [illegible] వారి యొక్కయు విమానములు [illegible]

[illegible]

మ.ఘ.వ. ప్రభువు గారి సానుభూతి

హైద్రాబాదు (దక్కన్) ఏప్రిలు [illegible] శ్రీ. శే. భగత్ సింగ్‌గారి సతికి మ. ఘ. వ. నిజాంగారి అంతరంగిక కార్యదర్శియగు నవాబ్ [illegible] జంగ్ గారు ఈక్రింది లేఖను పంపినారు.

మ.ఘ.వ. నిజాంగారు నన్ను ఈసందేశమును పంపించుటకు కోరినారు.

[illegible]

అన్నవస్త్రములసమస్యను గూర్చి ప్రభుత్వానికి నివేదన

నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభ యొక్క వరంగల్లుజిల్లా కమిటీ ప్రయత్నము.

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ యొక్క వరంగల్లు జిల్లా కమిటీ ఖమ్మంమెట్టులో [illegible] నాడు సమావేశమయి ఈక్రింది నిర్ణయములకు వచ్చినది.

౧ గతసంవత్సరము కార్యస్థానము [illegible]

[illegible]

కార్యదర్శి,
[illegible]
హైద్రాబాదు దక్కన్,

స్త్రీపురుషుల క్షీణస్వాస్థ్యాదులు

[illegible]

డాక్టర్ రత్నం [illegible]
[illegible] 252 [illegible]
హైద్రాబాదు.

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర చైత్ర బ॥ ౨ గురువారము

భారతదేశ స్వాతంత్ర్యము

మన భారతదేశమందలి పత్రికల లో ఈ దేశమునకు స్వాతంత్ర్యము సిద్ధించు విషయమున మన ప్రభువుల దేశము బ్రిటనులోనేగాక అమెరికామున్నగు ఇతర దేశములలో ప్రజలయొక్కయు ప్రభుత్వముల యొక్కయు అభిప్రాయములు ఎట్లున్నవో వాటి సంబంధములైనవార్తలు తరచుగా ఉత్సాహముతో ప్రకటింపబడుచున్నవి. అనగా ఆ ఇతరదేశముల వారల అభిప్రాయములు మన భారతదేశస్వాతంత్ర్యాశయమునకు అనుకూలములుగ నున్నవా అని తెలిసికొనవలెనను కుతూహలము మన ప్రజలలో ఎక్కువగా ఉన్నదని అర్థము. ఇటీవల అమెరికా సంయుక్త రాజ్యములో జరిగిన పసిఫిక్ రాజ్యాల మహాసభకు భారతదేశ ప్రతినిధులలో నొకరుగపోయి తిరిగివచ్చిన సర్ మహమ్మద్ జాఫరుల్లాఖాన్ గారిని క్రొత్తఢిల్లీలో ఏప్రిలు ౧౫వ తేదీన పత్రికల విలేఖరులు భారతదేశ స్వాతంత్ర్యవిషయములో అమెరికా, చైనాల అభిప్రాయములెట్లున్నవని ప్రశ్నింపగా జాఫరుల్లాఖాన్ గారు అమెరికావారి అభిప్రాయము అనుకూలముగ నున్నట్లు సూచించిరి గాని, అమెరికా ప్రభుత్వము బ్రిటనుపై ఒత్తిడిచేసి భారతదేశానికి స్వాతంత్ర్యము నిప్పించుటకు పూనుకొనునట్లు కనిపించుట లేదనిరి. భారతదేశపు అస్వాతంత్ర్యస్థితికి బ్రిటిషువారు కారణమని చైనావారు విసుగుతో నున్నారనిరి. కాని చైనావారు బ్రిటనుపై ఒత్తిడిచేసి భారత దేశమునకు స్వాతంత్ర్యము నిప్పించుటకు శ్రమపడుదురా అనే సంగతిని వారు చెప్పలేదు. చైనావారైనను అట్టి శ్రమపడుదురని చెప్పజాలరు.

ఇదివరలోకూడ ఈ విధమైన సమాధానములే వచ్చినవి. ఫలానా దేశమువారికి భారతదేశ స్వాతంత్ర్యాశయమునెడ అనుకూల భావమో ప్రతికూలభావమో ఉన్నదను మాటయే గాని అనుకూలభావ మున్నవారలు భారతదేశానికి స్వాతంత్ర్యము సిద్ధించుటకై శ్రమపడు సూచనలేమియు ఇంతవరకు కనుపించలేదు. కాబట్టి పరదేశములవారి అభిప్రాయముల అనుకూల్యముతో తమదేశస్వాతంత్ర్యము తొందరగా సిద్ధింపగలదనుమాట ఎండమావుల వంటిది. ఏ దేశముగాని స్వాతంత్ర్యమునుపొందుటకై కృషి చేయునప్పుడు, విదేశముల అభిప్రాయమును సుముఖముగా చేసికొనుటవల్ల సహాయమైన ప్రయోజనముగాని లేనేలేదని మేమనుటలేదు. సుముఖత్వము దౌర్బల్యముగల దేశమునకు స్వాతంత్ర్యాశయమునకు నైతిక బలసహాయము ఎక్కువగునని, ప్రభుత్వము చేయుచుండు విదేశీయ పరిపాలకుల స్వాతంత్ర్యాశయమును కొంతవరకు తీరునట్లు ప్రేరేపించుటకు అది కొంత ఉపకరించవచ్చును. కాని అసలు స్వాతంత్ర్యాశయ సాధన పక్ష స్వదేశమునందు సంపూర్ణపటుత్వముతో లేనిది ఇట్టి పరసాముఖ్యముల వల్ల ఏమంత ఎక్కువ ప్రయోజనము ఉండజాలదు.

నేడు మనదేశస్థితినిచూచి స్వాతంత్ర్యాశయసాధక పౌరుషము అటువంటి శక్తి పటుత్వము కలిగియున్నదని మనము మనలో చెప్పుకొనగలమా? కాంగ్రెసు తో ముస్లిం లీగు ప్రాతినిధ్యముయొక్క నేటిస్థితిని పూర్తిగా గమనించినచో అట్టి సంపూర్ణపటుత్వమున కది కొరవ కలిగించుచున్నట్లు స్పష్టముకాదా? దేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యం కావలెనను ఆశయమునకై దేశములోని అన్ని పక్షములవారలును ఒక్క మార్గమున కంగీకరించి పనిచేయుట ఏదేశ స్వాతంత్ర్యచరిత్రలోగాని దుర్లభమే కావచ్చును. కాని ఏదేశమునుకాని పరిపాలించుచున్న పరులకు ఇక ఈదేశమువారలకు స్వాతంత్ర్యము నీయక తప్పదు అను నంతటిభావము స్వాతంత్ర్యాశయసాధకుల కృషియందని ఐకమత్యము, దీక్షా పాటవములచే ప్రేరేపకు స్థితి వచ్చిననాడు, విదేశముల అభిప్రాయము లెట్లున్నవను చింతతో దేశీయులకవసరము లేదు. ఎన్నటికైనను స్వపౌరుష బలమునే ప్రధానముగ నమ్మియుండుట శ్రేయము. ఇంగ్లీయా మంత్రులుగ జెట్లెండు గారును, అమెరీ గారును స్వాతంత్ర్యమునకు ఐకమత్యమని, ఇంకొకరు పుచ్చుకొనునది కాదనియు, అస్వాతంత్ర్య మనుభవించుటకు అర్హులము గానే దాని అనుభవముకూడ సిద్ధించగలదనియు— అప్పుడప్పుడు చెప్పినమాటలలో ప్రత్యక్షరము సత్యము.

సుల్తానుబజారులో రంగాప్రతాపగిర్జీగల్లీలో ఏప్రిలు ౧౨వ తేదీనుండి శ్రీరామోత్సవాలు జరిగెను ఏప్రిల. ౧౮ బుధవారము పీవలకన్నదానముతో కార్యక్రమము సమాప్తమయ్యెను. గానకాలక్షేప ములేగాక వేర్వేరు భాషలలో శ్రీరాముని గురించి ఉపన్యాసములు జరిగినవి.

* * *

హైదరాబాదు ఇనర్ జనరలు సంచాగారు ఏప్రిలు ౧౯వ తేదీనుండి ౧౫ రోజులసెలవుపై వెళ్లిపోయినారు. వారిస్థానములో మరియుకారి యోగ సూపరింటెండెంటుగారు యస్. ఇ. హర్యా గారు చూచుచుందురు.

...

భీమకాళీలో మిన్యోయిటుగా వున్నగారు సహాయభీమా అధికారిగనియమింపబడినారు.

...

ఏతా యిస్టోయు యాజమానివర్ అగు పాకతురాగారు నిర్మాణశాఖయాజమానివర్ గారి శాఖలో లోకల్ ఫండుశాఖ మార్చబడినారు.

...

నిర్మాణశాఖలో అసిస్టెంటు యాజమానివర్ అగు అలీనవాగారు ఉద్యోగమున నిలుపుదలచేయబడియున్నారు. వారి పనిని మరియొకరు చూచుచున్నారు.

...

బొయినపల్లి తెవరీదర్ సికిందరాబాదు కింగ్సువేలో ఉన్న గారికేదార్ దుకాణంలో ౧౦౦౦ రూపాయిల విలువగల వస్తువులను కొన్నిదొంగిలించెను. నేరముకై మున్నాళ్లు ఈ కేసు పోలీసులు పరిశీలించుచున్నారు. ఆ దొంగను జాడలో కనుగొను వారిని నిర్ణయించుచున్నారు.

...

హైదరాబాదులో బాసు వా, ౧౦, ౧౧, తేదు లలో ప్రయాణాల సౌకర్యం కొనుటకు మా విడివిడిగ ప్రార్థనము ఏర్పాటు చేయబడగలదు.

...

ఇటీవల ఎన్నెక బారులు ఖాళీయగు వనములో వచ్చిన నారు నిరోధింపబడినను సేవలు కోరుచు వున్నవారందరిని, గాని ౧౩ మందిని జమానతుకై విడుదలచేయుటకు స్పెషల్ మేజిస్ట్రేటుగారు, శ్రీ టి. ఫాజిల్ గారు ఆజ్ఞచేసినారు.

దశమాంధ్రమహాసభ ఆహ్వాన సంఘము

అధ్యక్ష ప్రధానకార్యదర్శుల విజ్ఞప్తి

దశమాంధ్రమహాసభా ఆహ్వానసంఘమును గురించి కొందరిచేత అపోహలువ్యాపింప చేయబడుచున్నవి. రాజకీయరంగములో వారితో పాటున దేశ కార్యకర్తలైనవారి పై విశ్వాసముంచుటకు ఇట్టి స్నేహితులకు విజ్ఞాపించుచున్నాము.

ఆహ్వానసంఘ కార్యక్రమము జరుగుచున్నది. శ్రద్ధగాఆను కార్యకర్తలు తమకర్తవ్యమును నిర్వహించుచున్నారు, సభకార్యాలయమునకు నియమముగా వచ్చున్నారు. మహాసభను జయప్రదము గా జేయుటకు అన్నివిధముల ప్రయత్నించెదమని దేశీయులకు నమ్మకము గలుగజేయుచున్నాము.

మహాసభా ఎన్నికల ఫలితములతో ఆహ్వాన సంఘమునకు ఏలాటి సంబంధములేదు. ఎవరు ఎన్నుకొబడినప్పటికిని ఎన్నుకొబడినవారికి ఆహ్వానసంఘము సుహృదయముతో స్వాగతమొసంగసిద్ధముగానున్నది.

మహాసభను జయప్రదముగా జేయుటయందు మాకు తోడ్పడవలసినదిగా మా మిత్రులతోను దేశీయులతోను విజ్ఞాపించుచున్నాము.

డాక్టరు జైసూర్య,
అధ్యక్షుడు.
రావి నారాయణరెడ్డి,
ప్రధాన కార్యదర్శి.

హైదరాబాదు (దక్కన్) నగరములో ఏప్రిలు౧౫వ తేదీన ఎఖ్బాలు కవిదినము జరుపబడెను. నవాబ్ బహదూర్ యార్ జంగ్ గారు అఖండభక్తిమునకు హిందూముస్లిమ్ సభను ప్రారంభించిరి. గౌ॥ గులాంమహమ్మదుగారు అధ్యక్షతవహించిరి. పలువురు ఎఖ్బాలుకవినిగురించి తామువ్రాసినరచనలను చదివినిపించిరి. పలువురుపన్యసించిరి. పద్యాపఠ్యాల్లుండెను. యెఖ్బాల్ జీవితచరిత్రనుగురించి వ్యాసములను వ్రాసినవారలకు బహుమతులను బహాదుర్ జాబహాదర్ గారు పంచిపెట్టిరి. ఘ. న. బరారుయువరాజుగారును, ఘ. న. మైసూరు యువరాజగారును ఘ. న. తిరువాన్కూరుమహారాజగారును, ఛతారి నవాబుగారును, సి. రాజగోపాలాచారిగారును, ఇంకనుకతేకులును సందేశములను సభలో చదువబడినవి.

...

హైదరాబాదునగరంలో చక్కెరను పంపకపద్ధతిపెట్టబడినది. హైదరాబాదు పురపాలకసంఘసభ్యులకు నోటీసులనిచ్చుఅధికారము ఇయ్యబడినది.

...

దీన్దారసంఘమువారు హైదరాబాదు నగరములో జూలై౩౦వ తేదీనుండి ఆగస్టు౧౫వ తేదీవరకు అన్ని మతాలవారలుకలిసి ఒకమహాసభను జరుపనున్నారు.

...

కిషన్ గాం్ నోహల్లాముసుమారు ప్రభుత్వమునకును, హైదరాబాదుకమిటీ యూల్ కార్పొరేషను కనుసంధించుటకొని నియత్మాలోని అంశములను లక్ష్మీనివాసుగనేరివాల్ గారు సమాధానమును ప్రకటించినారు. అయినవారు కిషన్ బాగు గోషామహల్ గాలిమ్మెల్లి జనులు మోసపోరాదనియు, పర్వదులపై సబులను వాడుకొనుచున్నారను అవాస్తవములను చున్నాము. ఎక్కడైనను దాచియుంచినసరుకులున్నచో వాటినియయటికి లాగుటకు ఈసంఘముతో దృఢకలపనున్నారు.

...

హైదరాబాదునగరంలో ౧౦పల్లిలో ఆ దినే యజేవాలయమందు సంవత్సరాది దినమునుండి శ్రీరామోత్సవములు ఉపమునిరుటికంటె యెక్కువ వేడుకగా జరిగినవి. కడుతయనగా ఉత్సవకాలములో ప్రతిరోజు నిరుటికంటె చాలయెక్కువమందికి భోజనములు పెట్టబడుటు విశేషము. మంత్రశాస్త్రమునగరించి శ్రీపరిపల్లి విశ్వనాథశాస్త్రిగారి (యం. ఏ.) ఉపన్యాసము మున్నగుమంచి ఉపన్యాసములు అప్పుడప్పుడు జరిగినవి. రెండు నాటకములు ఆడబడినవి. అన్నిటికంటె ముఖ్యముగ వరోజ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ నాయుడు (కలియుగభీమ) గారి బలప్రదర్శనము, శ్రీన్యారాయణ రామేశ్వరరావుగారిచే యోగాసనముల ప్రదర్శనము గమనించదగినవి శ్రీలక్ష్మీనారాయణ నాయుడుగారు యోగాసనములను చాల మెచ్చుకొనిరి. ఇక రేపు పూర్ణిమానాడు బీదల కన్నదానము మిగిలియున్నది.

* * * *

హైదరాబాదు తాలూక భవనయొక్క నూతనసమావేశనముకు కొన్ని ఏసులు క్రొత్తగా ప్రవేశపెట్టబడుచున్నట్లును, మరికొన్ని ఇదివరలోనాస నములైనవాటికి సవరణలైనట్లును చిత్తునాసనలు వచ్చునని గలవిట. స్వాభ్యేసమావేశములో కొన్నిచట్టముసనములను గురించి ఆలోచించుటకై నియుక్తమైన సెలెక్టుకమిటీలు నివేదికను పూర్తి చేసినట్లును "దక్కన్ క్రానికల్" కు తెలియుచున్నది.

నిజాంరాష్ట్ర ద్వితీయఆర్యసమ్మేళనము

శ్రీస్వభాను సం॥ చైత్రబ॥ ౬,౭,౮లకు సరియగు ఏప్రిల్ ౨౪,౨౫,౨౬ తేదీలలో జరుగబోవు సమ్మేళనప్రయత్నములు చాలచురుకుగా జరుగుచున్నవి. ప్రతినిధివసతిగృహములు, ద్వారములు, (కమానులు) యజ్ఞమండపము, ఉపన్యాసవేది, స్వచ్ఛందసేవకదళశిబిరములు, మున్నగు వివిధమంటపనిర్మాణమునునిజామాబాదు వాస్తవ్యులు, శ్రీ టి. నర్సింపురిగారునూ, హనుమకొండవాస్తవ్యులు శ్రీ యి. మధుసూదనుగారును అతిదీక్షతో పనిచేయుచున్నారు. శ్రీ పం. నరేంద్రుల వారి కార్యమున, విధిశరామము లేకుండా పనిచేయుచున్నారు. శ్రీ పం. రామరాజుగారునూ, (మెదకు జిల్లా ఆర్యోపదేశకులు)పం॥ రుద్రదేవుగారు(వరంగల్ జిల్లా ఆర్యోపదేశకులు) పలుచోట్ల పర్యటించి నిజామాబాదుజిల్లాలో ఊరూరదిరిగి ప్రచారము చేయుచున్నారు.

శ్రీపం॥ప్రహ్లాదగారు భజనికులు ప్రచారార్థము జిల్లాలో మున్నగుప్రాంతములలో సంచారము చేయుచున్నారు. శ్రీమాణిక్యరెడ్డిగారు, స్వాగతాధ్యక్షులు, రెడ్డిబోర్డింగునుంతజముగారైన శ్రీరామచంద్రారెడ్డిగారు, శ్రీశంకరరెడ్డి (కిషన్ గంజు) గారు, ప్రచారము, ధనసంగ్రహముకై సంచారమొనర్చుచున్నారు. నిజామాబాదులో నేటినుండి శ్రీపం॥బన్సీలాల్ వ్యాసుగారు, మ్యాజికులాంతరు ద్వారా ప్రచారమొనర్చుచున్నారు. పలుచోట్లనుండి వచ్చిన స్వచ్ఛందసేవకులు చురుకుగా పనిచేయుచు తమశ్రద్ధాభక్తులను కల్లడించుచున్నారు శ్రీ మాన్ పం॥కృష్ణానందజోషిగారు స్వయంసేవకదళమునకు సైనికశిక్షణొసగుచున్నారు.

కార్యక్రమము

శ్రీస్వభాను చైత్రబ॥౬ (౨౪-౪-౪౩) తేదీన ఉదయము ౧౦గంటలనుండి అధ్యక్షులవారి ఊరేగింపుతో కార్యక్రమమారంభమగును.

ది. ౨౦-౪-౪౩ తేదీ ప్రాతఃకాలమునుండి హోమమారంభము. బృహద్యజ్ఞమునకై యోగ్యులగు ఋత్విజులువిచ్చేయుచున్నారు. మహిళాసభ శ్రీమతి, విద్యావతీదేవి (శ్రీబన్సీలాల్ హై. వకీలుగారి ధర్మపత్ని) గారి అధ్యక్షతన జరుపబడును. అందు, శ్రీమతిసుశీలాదేవి విద్యాలంకార్ గారును, శ్రీ మందాలసాదేవిగారుమొదలగునారును పన్యసింతురు.

మల్లయుద్ధము

పెక్కుచోట్లనుండివచ్చిన ఆర్యవీరులచే, కత్తి, కర్ర, గాంబిళ్య, మున్నగుప్రదర్శనములు జరుగును.

గమనిక:—ది౨౫-౪-౪౩ తేదీ(చైత్రబ॥౭బుధవారము) ప్రాంతఃకాలము గం.౫కి కాచిగూడాస్టేషనునుండి బయలుదేరురైలు ౧౨ బస్సులు సమ్మేళనమునకై నియమింపబడెను. నిజామాబాదస్టేషనునుండి ప్రత్యేకసవ్వలను, రాధాకిషన్ నగరము (కంఠేశ్వరము)నకేగుటకు రైల్వేబస్సులఏర్పాటుజరుగును గాన ఆర్య(హిందు) సోదర సోదరీమణులెల్ల విచ్చేయ ప్రార్థితులు.

శంకర రెడ్డి.

నిజాంరాష్ట్రదశమాంధ్ర సభ ఆహ్వానసంఘ సమావేశము

(స్వ-వి-) హైదరాబాదు దక్కన్, ఖుర్దాదు ౧౫ శ్రీ డాక్టరు జైసూర్యగారి అధ్యక్షతన, దశమాంధ్రమహాసభ ఆహ్వానసంఘసమావేశము, ఆహ్వాన సంఘకార్యాలయమునందు ౧౫ ఖుర్దాదు తేది సోమవారమునాడు జరిగినది. ౧౬ గురు సభ్యులు హాజరైయుండిరి. ప్రధాన కార్యదర్శి రిపోర్టు చదివి వినిపించినపిదప, ఉపనియమము లంగీకరింపబడినవి: శ్రీ టి. జనార్దనరెడ్డి, రామదేశపాండే, లక్ష్మణరావకీలు,కే.సి. గుప్త, బి.హన్మంతరావుగార్లుకార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిరి. మహాసభ కార్యక్రమము జరుపుటకై ఈ క్రింది ఉపసంఘములు యేర్పర్చుకోబడినవి. (౧) విరాళములు ప్రోగుచేయు ఉపసంఘము (౨) పెండాలు నిర్మాణ ఉపసంఘము (౩) వాలంటీర్ల ఉపసంఘము (౪) ప్రకటన ఉపసంఘము (౫) భోజనవసతుల ఉపసంఘము.

ఆహ్వాన సంఘకార్యదర్శులలో నొకరుగానుండి అకాలమృత్యువునకు గురియైన శ్రీ రాఘవరావు గారి మొదలప్పాద దుఃఖార్హమైన సంతాపము వెల్లడింపబడి, సమావేశము సమాప్తి నొందెను.

పద్మశాలి యువజన సంఘానికి భూరి విరాళములు

హైదరాబాదు(దక్కన్), ఏప్రిల౧౬.

శ్రీమాన్ చిలుక రామయ్యగారి సహోదరు నిపుత్రుడగు హరిగోవిందుగారి వివాహసందర్భమున ౬౦ రూపాయిలు మరియు చిమగుప్పవాస్తవ్యులగు శ్రీమాన్ సుందరాచారి గారి పుత్రిక వివాహసందర్భమున ౪౦ రూపాయిలు మొత్తం౧౦౦ రూపాయిలు పైసంఘానికి భూరి విరాళములుగా నొసంగి వాగ్దానము చేసినారు—కావున సంఘమువారు అనేక కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నారు.

ని॥ రా॥ ప॥ యు॥ సంఘ కార్యదర్శి.

సికింద్రాబాదు మరుజీవీధిలోనున్న శ్రీ ఆంజనేయ యువజనసంఘము యొక్క ౧౫వవార్షికోత్సవము ౨౦-౪-౪౩మొదలయినది. ౨౫-౪-౪౩వరకు జరుగు అంశములనిశ్చయింపబడినది. గొప్పగొప్ప నాయకులు ఉపన్యసించెదరు. శ్రీమాన్ పండితభీష్మదేవుజీ, మరియు శ్రీమాన్ పండిత బి. రామచంద్రరావుగారు మరియు ఇతరనాయకులువ్యాఖ్యానించెదరు.

౨౧-౪-౪౩ మధ్యాహ్నం శ్రీ మిశ్ర గారిచే హరికథ జరుపబడెను. నేడు సా. గం.౬—౩౦ నుండి ఉపన్యాసము మరియు రాత్రి౯—౩౦ నుండి ౧౧గం॥వరకు శ్రీమాన్ మునాలాల్ మిశ్రగారిచే హరికథజరుపబడును. మరియు ౧౧గం నుండి శ్రీమాన్ శంకర్ దాసు హైదరాబాదు వారిచే పాటకచ్చేరిజరుగును. ౨౫-౪-౪౩నాడు సా.౪గంటలనుండి ఆటలపోటీలుజరుగును. బీదలకు అన్నదానము ఉదయమునుండి జరుగును.

రైతులనుండి బలవంతంగా తక్కువ ధరకు ధాన్యక్రయము

(స్వ-వి) పీల్ ఖానా హైదరాబాదు. ఖుర్దాదు ౧౬ నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభవారి అత్రాఫుబల్దా, శంషాబాదు జిల్లాలసంఘపు కార్యనిర్వాహకసభ సమావేశము శుక్రవారము ౧౧వ ఖుర్దాదునాడు సాయంత్రము ఏడుగంటలకు కార్యదర్శిగారి గృహమందు శ్రీయుత రావినారాయణరెడ్డిగారి అధ్యక్షతన జరిగెను. ఇతరసంఘకార్య నిర్వాహకవిషయములతో పాటు ఈదిగువతీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

౧. ఈజిల్లాయందలి తాలూకాలలో కొన్ని గ్రామములందు మాలుఅధికారులు చిన్నరైతులవద్ద ధాన్యమును మార్కెటుకంటె చాలతక్కువధరకు నిర్బంధముగా వసూలుచేయుచున్నారు. ఈ అన్యాయనిర్బంధమునకు ఈసంఘమువారు చింతిల్లుచు జిల్లాఅధికారులను ఈవిషయమువిచారించి క్రింది అధికారులను హెచ్చరించవలెనని ప్రార్థించుచున్నారు.

౨. పదిహేడుమరియుఇరువదవనియమము ప్రకారము, అధ్యక్షునిమరియు స్థాయిసంఘసభ్యుల ఎన్నికకొరకు ప్రతినిధులసమావేశము మునగాల గ్రామమునందు (షష్టీసంఘుసందర్భములో) శుక్రవారం ౧౬ తేదీన మధ్యాహ్నం రెండుగంటలకు జరుపుటకు ఈసభవారు నిర్ణయించుచున్నారు. దీనితోపాటు మునగాలషష్టిసంఘమువారి సాంవత్సరిక ఎన్నికలు జరిగిన తీర్మానకరముగాయుండునని అభిప్రాయపడుచున్నారు.

(నోటు:—ప్రతినిధులకు ప్రత్యేకముగా ఆహ్వానములు పంపబడుచున్నవి.)

౩. జిల్లాసంఘమునందు ఇదివరకు పనిచేయుచున్న గుమాస్తాగారు పెట్టిన రాజీనామానుఅంగీకరించి క్రొత్త గుమాస్తాను ఇచ్చువారిలో ఒకరినినియమించుటకు కార్యదర్శిగారికి అధికారమియ్యబడినది.

(గుమాస్తాపనికొరకు దరఖాస్తులు ౧౮ ఖుర్దాదువరకు కార్యాలయమునకు అందవలెను.)

నల్లగొండజిల్లా ప్రతినిధులసమావేశము

౨౭-౩-౫౨ఫ. బుధవారము మధ్యాహ్నము పన్నెండుగంటలకు నల్లగొండజిల్లా ముఖ్యస్థానములోగల ఆంధ్రభవనమందు నల్లగొండజిల్లా ప్రతినిధులసమావేశము జిల్లాసంఘయాజమాన్యమున జరుపనిశ్చయింపబడినది. అందు స్థాయిసంఘసభ్యుల దశాంధ్రమహాసభాధ్యక్షుల ఎన్నికలు జరుపబడును. ప్రతినిధులకుభోజనము, బసఏర్పాట్లుగావింపబడును.

బి. వెంకటరాం నర్సింహారావు
జిల్లా కమిటీ అధ్యక్షుడు.

భారతదేశ స్వాతంత్ర్యము ప్రపంచసమస్య

చియంగుకేషేఖ్ సతిగారి వివరణ

భారతదేశస్వాతంత్ర్యసమస్య ఎప్పుడువ్వంతమ కమలాజునది నేటిప్రపంచసమస్యయని చియంగుకేషేఖుసతిగారు అమెరికాసంయుక్తరాజ్యములందు న్యూయార్కునగరంలో ఏప్రిలుగరవతేదిన ఉపన్యసించుచు చెప్పిరి.

పండితనెహ్రూగారిని విడుదలచేసినచో స్వాతంత్ర్యముపొందిన భారతదేశముయొక్క రాజకీయ సహాయబలమంతయు సంయుక్తజాతుల పక్షమునకు ఉపకరించగలదు. ఎందుకనగా నెహ్రూగారు పరిపూర్ణదృష్టిగలవారు అని ఆమె చెప్పిరి.

గాంధిగారిభావములు కొంత అవ్యక్తములుగా నున్నవనియు, వారికిప్రస్తుతపరిస్థితులు కొంచట్టవనియు కేవలముబాలకదేశస్వాతంత్ర్యముమట్టుకేవారికిముఖ్యమనియు ఆమె చెప్పెను. అమెరికా సంయుక్తరాజ్యము, గ్రేటుబ్రిటను, రష్యా, చైనాలు యుద్ధానంతరము ప్రపంచసమితిని ఏర్పాటుచేయుటకు నాయకత్వమువహించవలెననియు, వాటిఅధికారమునకులోబడియుండు దేశములు ఆఖరుకు సంపూర్ణస్వాతంత్ర్యమును పొందవలెననియు ఆమె చెప్పెను.

వర్సేలీస్ సంధిప్రకారము ఏర్పడినట్లు ఒకవేళ ముఖ్యతరదేశములకు రక్షణాధికారమును వహించు పద్ధతిని వదలిపెట్టవలెననియు, చిన్నదేశములకన్నిటికిని స్వాతంత్ర్యమునొసంగవలెననియు చియంగుకేషేఖుసతిగారు చెప్పిరి.

యుద్ధానంతరము పరిశ్రమల పోషణ

ఇండియా ప్రభుత్వములో క్రొత్తశాఖ ఏర్పాటు

ఇప్పుడు ఈయుద్ధసమయములో ఇండియా ప్రభుత్వమువారి సైనికశాఖయొక్క అవసరములవల్ల కలిగినప్రోత్సాహమువల్లను, విదేశములనుండి దిగుమతులు యుద్ధకారణముచేతనే పడిపోవుటవల్ల కలిగినప్రోత్సాహమువల్లను, భారతదేశంలోపరిశ్రమలు చాల అభివృద్ధినిపొందినవనియు, యుద్ధానంతరము విదేశములనుండి దిగుమతులు వచ్చుచున్నప్పుడు ఈపరిశ్రమాభివృద్ధి భగ్నము కాకుండచూచుట చాలఅవసరమనియు మరియు ఈదేశములో ముఖ్యముకావలసిన ఆహారేతరసామగ్రులఅందుబాటుసరిగాయుగునట్లు చూచుచుండుటకై అన్నివేళలా జాగ్రత్తవహించుట అవసరమనియు,అందుకై పరిశ్రమలు, సివిల్ సరఫరాలశాఖనొకదానిని ఏర్పాటుచేయుటకు నిశ్చితమైనదనియు ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించినారు

క్రాంతివీరుడు యాదగిరి రావు గారి విడుదల

(స్వతం) సూర్యాపేట, ౧౩-౭-౧౯౪౩.

క్రాంతివీరుడుయాదగిరిరావు, రాఘవేంద్రరావుగార్లు ఐక్యరాష్ట్రముల ప్రచారము గావించినట్లు ప్రభుత్వమువారు నేరారోపణచేయగా స్థానిక మున్సిఫ్ కోర్టులో విచారణజరిపి కొన్నినెలల చొప్పున శిక్షవిధించినసంగతి ఇదివరలో ఈపత్రికలో ప్రకటించబడినది, దీనిపై సెషన్సులో మరాఫా చేశారు. అచ్చటినుండి సఫాయిసాక్షుల కవకాశమిస్తును గానిలా లా స్థానికమున్సిఫుకచేరికి పంపినారు.

యస్. కె. రావు వకీలుగారు, క్రాంతివీరుడుయాదగిరిరావుగారు, క్రాంతివీరుడు రాఘవేంద్రరావు గారు నిర్దోషులు కొన్నని వాదించారు. వాదాలుజరిగినమీదట క్రాంతివీరుడుయాదగిరిరావుగారునిర్దోషులని తీర్పు చెప్పారు. వీరు ఆకాలికేసులోసనా ఉండుటచే ఆవిధముగా నెలలు ముగిసినప్పటికిమరిరెండు నెలలు శిక్షపడియున్నది.

గాంధిగారు మళ్లీ ఉపవసింతురా?

మదరాసు, ఏప్రిలు౧౫

బ్రిటిషుపత్రికలలో గాంధి మహాత్మునికి ఆమరణాంతము ఉపవాసముచేయవలెనని ఉన్నట్లు ప్రకటితమైన ఒకసమాచారమునుగురించి "యునైటెడు ప్రెస్సు" ప్రతినిధి సి. రాజగోపాలాచారి గారిని అడుగగా వారిట్లు చెప్పినారు –

'గాంధిగారు అట్టి ఉపవాసము చేయుదురని నేనునుకొనను. భారతదేశములోనుండు మనము అట్టిపనిచేయుగవలెనని కోరము. అందువల్ల దానినిగురించి మనము చూడ్లాడరాదు. అట్టి భావములు చెపాలవరకు ప్రాకగలవు" (యు.ప్ర)

చియంగుకేషేఖుసతికి బ్రిటిషువారి యఫ్·ఆర్·సి·యస్ బిరుదు

చియంగుకేషేఖుసతిగారు చైనాలో రోగనివారణమును వైద్యమును అభివృద్ధిచేయుటకును చేసిన గొప్పసేవకై ఇంగ్లాండులోని "శస్త్రచికిత్సకుల రాయల్ కాలేజీ"అను సంస్థయొక్క ఫెలోషిప్పు అనుగౌరవమును ఆమెకొసంగినారు. చియంగుకేషేఖుసతిగారిపుడు అమెరికాలోనున్నారుఆమెకిపుడు ఈసంగతి తెలుపబడినది. ఇట్టిగౌరవమును పొందినమరొక మహిళారత్నము రాజకుమారియే.

బార్డోలి స్వరాజ్యాశ్రమపు సొత్తుల జప్తు

సూరతు, ఏప్రిలు౫

బార్డోలిస్వరాజ్యాశ్రమములో కనబడినవస్తువులన్నిటిని ప్రభుత్వమువారు జప్తు చేసికొనవలదినారనియు, కాబట్టిఆవస్తువులలో ప్రజలలోఎవరికైననుసంబంధించినవిఉన్నచో వాటిని జప్తుచేసికొనకుండుటకై తనకు తెల్పుకొనవలసినదనియు సూరత్ జిల్లామేజిస్ట్రేటుగారు తెలిపినారు.

ఆఆశ్రమములో ఇనుపబీరువాయిర్లు, లోటపనినుల్లు, ఇంటిసామానులు, ఆఫీసు సామానులు, ఆస్పత్రిసామానులు, చర్ఖాముస్నగునవి, పుస్తకములు, కంచరిష్మసిముల్లు, మందులుగలవు.

స్వరాజ్యాశ్రమము బొంబాయి ప్రభుత్వము వారు ౧౯౩౦ లో స్వాధీనపరచుకొనిన శాసనసిద్ధ సంస్థగా ప్రకటించిరి

మన ఆంధ్రోద్యమము

(శ్రీమాడపాటి హనుమంతరావుగారు)

నిజాంరాష్ట్రములోని ఆంధ్రులయందు పరస్పర సహానుభూతికలిగించి వారియభివృద్ధికై ప్రయత్నించుటయనునుద్దేశముతో ఈయుద్యమముమనరాజ్యమున మొదలై యిప్పటికి దాదాపు యిరువదిరెండు సంవత్సరములు కావచ్చినవి. ఈ మధ్యకాలములో మొదటి ఎనిమిది సంవత్సరములలో తెలంగాణాజిల్లాల వివిధప్రాంతములందు విడివిడిగా జరిగిన సభలమూలమునను, గ్రంథాలయసంస్థల మూలమునను ఆంధ్రులయందు ప్రబోధముజరిగినది. తరువాత తెలంగాణావాసులగు ఆంధ్రుల మనోరథములను అభిప్రాయములను కేంద్రీకరించుటకై నిజాంరాష్ట్రాంధ్రమహాసభయను సంస్థయవసరమనిభావించబడినందున, మొట్టమొదటి ఆంధ్రమహాసభ మెదకుజిల్లాలోని జోగిపేటయందు, ౧౯౩౦ఫసలీ మధ్యభాగమున జరిగినసంగతి అందరు ఎరిగినదే.

తరువాత రెండవ మహాసభ దేవరకొండలో ౧౯౩౧ఫ.యందును, మూడవది ఖమ్మములో౧౯౪౩ఫ.లోను నాల్గవది ౧౯౪౪ఫ.లో కరీంనగరుజిల్లా సిరిసిల్లయందును సమావేశమైయుండెను. ఈమహాసభలో మొట్టమొదట మహాసభకొక నియమావళియంగీకరింపబడినతరువాత అయిదవ సమావేశము ౧౩౪౫లో మహబూబునగరుజిల్లా షాదునగరమునను, ఆరవది ౧౩౪౬ఫ.లో నిజామాబాదునందును; ఏడవది ౧౩౪౭ఫ.లో భాగాలుజిల్లాసంబంధించిన మల్కాపురమునను, ఎనిమిదవది ౧౩౪౯ఫ.లో నల్లగొండజిల్లా చిలుకూరునందు జరిగినది: తరువాతిదానిలో క్రొత్తనియమావళియొకటి అంగీకరించబడినది. తొమ్మిదవమహాసభ వరంగలుజిల్లాలోని ధర్మవరమునగతవత్సరము (౧౩౫౧ఫ)కూడియుండినసంగతి సర్వజనవిదితము. ఇకపదవ సమావేశము హైదరాబాదునగరమున రావోవు నెలలోజరుగునని ప్రకటించబడినది. ఇప్పటివరకు అమలులోనున్నది చిలుకూరులో సంగీకరింపబడిన క్రొత్తనియమావళియే.

పైనచెప్పినవివరములనుబట్టి ఈ యుద్యమము యొక్కచరిత్రలో మహాసభకు పూర్వపుకాలము (౧౩౩౧ఫ.నుండి ౧౩౩౯) మొదటిభాగముగాను, తరువాతి అనగా మహాసభాకాలము (౧౩౩౯నుండి) రెండవభాగముగాను ఎంచవచ్చును. ఈవిధముగా గడచిన ౨౨సం॥ల కాలము రెండుభాగములుగా ఏర్పడుచున్నను, మహాసభయొక్క ఉద్దేశములు సంప్రదాయములు మొదటినుండియు నేటివరకు ఒకటేవిధముగానున్నవని చెప్పవచ్చును. అనగా ఉద్దేశము ప్రారంభమున నెట్లుండెనో, పైనపేర్కొనబడిన మొదటి,రెండవ,నియమావళిలోను నట్లే యున్నది, పాఠకులయనుకూలముకొరకు, ఇప్పుడమలులోనున్ననియమావళిలోని ఉద్దేశ వాక్యము క్రింద వ్రాయుచున్నాను -"(౩)(అ)నిజాం రాష్ట్రములోని యాంధ్రులయందు పరస్పర సానుభూతికలిగించి వారియభివృద్ధికై మార్గముల నిర్ణయించుట (ఆ) రాష్ట్రము ని ఆంధ్రులయాశయములను ఏకముఖముగజెచ్చి బహుళసంఖ్యాకులగు నాంధ్రుల సమిష్టి యభిప్రాయమును నిర్మించ యత్నించుట (ఇ) రాష్ట్రములోని యాంధ్రులవృద్ధి మార్గోన్ముఖములగు సమున్యముల ప్రోత్సహించుట

ఈయుద్దేశములను గడచినయిరువదిరెండుసంవత్సర కార్యవిధానమునవృష్టియందుంచి చూచినచో తేలు సంశయమేమనగా ఈ మహాసభ తెలంగాణాలోని యాంధ్రులందరి యాశయములను ఏకముఖమునకు తెచ్చి వారిలోనివివిధవర్గములకు సమిష్టివేదిక నేర్పరచుట మహాసభయుద్దేశమైయున్నదికానీ వారిలోనిఒకవర్గముయొక్క లాభముకొరకు మాత్రమే పనిచేయుటకాదు. మనమహాసభావేదిక భూస్వాములకును, వర్తకులకును పనివారలకును, ఉద్యోగస్థులకును, బీదలకును, ధనవంతులకును, గ్రామాధికారులకు గ్రామములోని కొద్దిబేదగాండ్రకును పేరువారుసేల దళ జాతి,మత, ఆర్థికస్థితిభేదములతో పనిలేక అందరికిని సమిష్టిఆస్తి అయియున్నది.

.. ఖ. ప నిజాంప్రభుత్వపు ఆర్కియాలజీశాఖవారు అత్రాఫుబల్దాజిల్లాలో ని న్యాదు గ్రామంలో ఒక ప్రాచీనమైనపట్టణపు శిథిలములను జైనవిగ్రహములను కనిపెట్టినారు. యిలోనిగ్రామంలో కాకతీ మహిళప్పక్షణములు గలిగిన దేవాలయము పెద్ద ప్రాకారముగలిగినది కనిపించినది, వరంగల్లు జిల్లాలో పాలంపేట సమీపములో మరికొన్ని కాకతీయ దేవాలయాలు కనిపించినవట.

ఇండియాసమస్యలో జోక్యము అమెరికాకు ఇష్టంలేదు

సర్ జాఫరుల్లాఖాన్ గారికి తోచిన అభిప్రాయము

అమెరికాలో జరిగిన పసిఫికుసంబంధముల మహాసభనుగురించియు, ఇండియాసమస్యలను గురించి అమెరికనుల సైనికుల, బ్రిటిషువారల అభిప్రాయములనుగురించియు తనకుతోచిన భావములను సర్ మహమ్మదుజాఫరుల్లాఖాన్‌గారు ఏప్రిలు గడచిన క్రొత్తఢిల్లీలో పత్రికలప్రతినిధులకు తెలిపిరి. ఆపసిఫికుసంబంధాలసభకు భారతదేశము నుండిపోయినప్రతినిధులవర్గమునకు సర్ మహమ్మదుజాఫరుల్లాఖాన్‌గారు ఒకనాయకులుగ నుండెను. ఆపసిఫికుసంబంధాలమహాసభ జరిగినరోజుల లో కేవలముభారతదేశమునుగురించి ఒకగుంప్త బహిరంగసమావేశముజరిగెనట. దానికి జాఫరుల్లాఖాన్‌గారు పోలేదటగాని సర్ రామస్వామి మొదలి యారుగారు భారతదేశప్రతినిధిగ నుండిరట.

మహాసభలో అమెరికాసంయుక్తరాజ్యము, కనడాయున్ను, నిజముగాను ఆస్ట్రేలియా,న్యూజీలాండు మున్నగు ఇతరరాజ్యములు నిష్కపటముగాను భారతదేశపుసమస్యను సాధ్యమైనంతత్వరలో పరిష్కారముచేయవలెనని మాత్రమేకాక ... మునకు ప్రయత్నించుట సాధ్యమేకాక అవసరము నిరూపకోరుచున్నవని జాఫరుల్లాఖాన్‌గారికినిస్సంశయముగ కనిపించినదట.

కాని అమెరికా సంయుక్తరాజ్యము వారు భారతదేశవిషయములో స్వయముగా జోక్యము కలిగించుకొన దలచినట్లు తమకు కనిపించలేదని ఖాన్‌గారు చెప్పిరి. ఆపసిఫిక్ సంబంధాల మహాసభలో తనకొకప్రశ్న వేయబడెనని వారనిరి. అదియేమనగా బ్రిటను ఇండియాల కుమధ్యవర్తిగనుండి పరిష్కారము చేయుట తనకిష్టమని అమెరికాసంయుక్తరాజ్యము తెల్పుటవల్ల చిక్కులు తొలగిపోగలవాఅనుప్రశ్న. అందుకుతాను అట్లనవాలుగ, అమెరికావారిమధ్యవర్తిత్వము అపజయమొందినచో అమెరికా బ్రిటనుతో యుద్ధముచేయుటకైనను ఒప్పుకొనునాఅని అడిగినట్లు ఖాన్‌గారు చెప్పిరి. దానికి జవాబు అట్లెన్నటికిని జరుగదని వచ్చెనట.

ఇండియాలో భారతీయులతో బ్రిటిషువారికిగల ... అమెరికనులుయుక్తపరచు ... జాఫరుల్లాఖాన్‌గారు ఆపసిఫిక్ మహాసభలో తెలిపిరట. ఒకసారి ...

అమెరికా అధికారులకు వినయచేసినప్పుడు భారతీయులనుఅడిగినట్లు అమెరికనులకు అభిప్రాయమునుండునాఅని అడుగగా అమెరికనులు అందుకవకాశములేదని తమ కర్తవ్యమైన ... కోరిరట.

ఆపసిఫికుమహాసభలో అట్లాంటికు చార్టరును గురించి చాలాప్రశ్నలడిగెను. ఇండియావిషయములో చర్చిలుగారు అట్లాంటిక చార్టరుబంధమునుండి తప్పించుకొనజూచుచున్నట్లు తమకుకనిపించినదని కొందరుప్రతినిధులు చెప్పిరి. అందుకు బ్రిటిషుప్రతినిధులు అట్లాంటికుచార్టరు భారతదేశానికి వర్తించునువిషయములో కొంచెమైనసందేహమును లేదనియు, చర్చిలుగారుచెప్పినమాటలలో ... కమైనార్థము ఉద్దేశింపబడినట్లు తాము అర్థము చేసికొనలేదనియు—చెప్పిరట.

భారతదేశము రాజకీయవిషయములలోను, ఆర్థికవిషయములలోను సాధ్యమైనంతత్వరలో స్వతంత్రముకావలెనని అమెరికనులు చాలఆసక్తిగానున్నారని చెప్పవచ్చునని జాఫరుల్లాఖాన్‌గారనిరి. అమెరికా, ఇండియాల సంబంధములు ప్రపంచములో రాజకీయప్రభావము, ఆర్థికస్థిరత్వము స్థిరపరచుటకు తోడ్పడునని, ... భారతదేశము ఈసంగ్రహములో సాంగముగ చేయవలసినదేమియు యున్నదని అమెరికావారిఅభిప్రాయము.

ఇండియా, ఇంగ్లాండు రాజకీయముఖ్యులు ఇండియాసమస్యపరిష్కారము ... ఇంకను రాలేదు. ... బ్రిటిషుప్రజలు ... జాఫరుల్లాఖాన్‌గారికి అభిప్రాయము కల్గెనట.

ఇండియాలో రాజకీయాభివృద్ధి ... సైనికులు ... అభివృద్ధి తొందరగా జరుగునట్లు చేయుటకు తోడ్పడవలెనని సైనికులుకూడా ... ఈ విషయములో బ్రిటిషువారిపై సైనికులకు విసుగుగా నున్నదట. ఇండియాలో రాజకీయాభివృద్ధి ... బ్రిటిషువారిపైననే సైనికులుతప్పు పట్టుచున్నారట. ... ఇండియాను ... సైనికులు చాల అప్రమత్తముగా ... ఇండియాసైనికులు యుద్ధ సంతరణకాలములో ఒకటిగ ... భావమును సాగించవలెననికూడ సైనికులు అభిప్రాయపడుచున్నారట.

పోలీసులవల్ల తొందర

[కొలనుపాక పత్రికా ఆంధ్రజన సంఘ కార్యదర్శి తనకు పోలీసుఉద్యోగులవల్ల తొందర కలిగినదనియు ఇట్లు వ్రాయుచున్నారు:-]

నేను నల్లగొండజిల్లా ఆంధ్రమహాసభ కార్యదర్శిగ, కొలనుపాకపత్రికసంఘ కార్యదర్శిగ ... గ్రామమునకు ... వెళ్లితిని. దశమాంధ్ర మహాసభ ప్రతినిధులు ఆగ్రామమునందుండుటవల్ల ... జిల్లాలోజరుగనున్న అస్పృశ్యతా నిర్మూలన సమస్యల, ... యునని చెప్పుటకొరకు గ్రామము వెళ్లితిని. గ్రామములో నేనుప్రవేశించినవెంటనే పటేలు ఇద్దరు మనుష్యులు ... నన్ను వెంబడించి ... పోలీసు ముంతజింగారు నేను గ్రామములో ... ఉపన్యసించవలదని వ్రాతపూర్వకముగాఆజ్ఞ ఇచ్చిరని తెలిపిరి. దానిపైనేను ఆరాత్రి అక్కడనే ఉండగలనని, తెల్లవారగానే ముంతజింపోలీసు గారికి నేను ఈగ్రామమునకువచ్చినట్లు తెలుపవలసినదని, ... దీనికి అంగీకరించి వెళ్లిపోయిరి. అట్లువెళ్లిపోయినవారు ... తిరిగి ... వచ్చి నన్నుదేరాత్రి వారు వెళ్లిపొమ్మని బలవంతముచేయుచుండిరి. అదిరాత్రి పదిగంటల సమయము. నేనుఆరాత్రివెళ్లకున్న బలవంతముగలాగి ... నన్ను పైకి వచ్చుచుండిరి. ... నేను ... రాత్రికి ఆ గ్రామమునుండి వెళ్లవలసి ...

ఈవిధముగ ... పై వెంటనే చర్యగైకొనకోరుచున్నాను.

అరుట్ల రామచంద్రారెడ్డి,
కొలనుపాక పత్రికసంఘ కార్యదర్శి.

గోలకొండ పత్రిక

Golkonda Patrika 6

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Volu 17 — No 9.

Published on every Monday and Thursday Hyderabad Dn

2 —1943

తెలంగాణా తెలుగు

శ్రీ సు. ప్రతాపరెడ్డి గారు.

ఇది శ్రీ సు. ప్రతాపరెడ్డిగారు హైద్రాబాదు రేడియోలో చేసిన ఉపన్యాసము.

ప్రపంచములోని ప్రతిభాషలోనూ గ్రంథాలలో వ్రాసేభాష ఒకటి, మాట్లాడేభాష ఒకటిగా యుండును. జనులు మాట్లాడే భాషలో ...

[illegible]

అమెరికావిన్స్టన్ గారలు మారవలెను

లండనుస వార్తా

లండనులో ఏప్రిలు ... సాయంకాలము ... హాలులో ... జరుపబడిన ... సభలో ఉపన్యసించినవారలందరు ... చెప్పిరి.

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B. L.,